

# రమా నేనూ సరోజా

పి.వి. సూర్యనారాయణమూర్తి

రాత్రి ఎనిమిది గంటలయింది. పాండీ బజారులో ఒక హోటలులో భోజనంచేసి బయటకొచ్చాను. కిళ్ళీ నములుతూ బస్సు స్టాపులో నిలబడ్డాను. శీతాకాలపు చలిగాలి శరీరంలో చలినీ, ఆలోచనల్లో వేడినీ రేకెత్తిస్తోంది. రోడ్డుమీద వెళ్ళే కార్లను చూస్తూ వాటిలోని అందాలను కళ్ళతో ఆస్వాదిస్తూ, నేను ఎక్కవలసిన బస్సుకోసం ఎదురు చూస్తున్నాను

చేతిలో ఉన్న ప్లాస్టిక్ కవరులోంచి అంతక్రితమే కొన్న కొత్తచీర పైకి తీసి ఓ సారి చూసుకున్నాను. "సరోజ ఈ చీరలో ఎంత బాగుంటుందో!" ఆలోచనలు సరోజమీదకీ, పిల్లలమీదకీ సాగాయి. బహుశా ఈపాటికి అందరూ అన్నాలు తినేసి పడుకుని ఉంటారు. నాలాగే సరోజ కూడా ఈ 'క్యాంపు'ల ఉద్యోగాన్ని తిట్టుకుంటూ ఉంటుంది.

హాయిగా; కడుపులో చల్ల కదలకుండా గడిపాము- స్వంతంగా 'టైపు ఇన్‌స్టి-ట్యూట్' నిర్వహించిన్నాళ్ళూ. ఆరోజులు ఎంత సుఖంగా ఉండేవి! అయితే అప్పట్లో ఒకటే ఇబ్బంది ఉండేది- నికరమైన ఆదాయమంటూ లేకపోవడం! ఆర్థికంగా కొన్ని ఇబ్బందులు పడ్డా, ఈ హైరానకంటే అటువంటి స్వతంత్ర జీవితమే మంచిదనిపిస్తోంది, ఇప్పుడు.

నా దగ్గర టైపు, షార్టుహేండు, నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థులంతా నేనంటే ఎంతో గురీ, ఆరాధనా భావం వ్యక్తపరచేవారు! "ఆరాధన!" ఈ మాట నా మనసులోకి రాగానే హఠాత్తుగా 'రమ' జ్ఞాపకం వచ్చింది.

"రమ!" కొన్ని మాసాలు నాలో విపరీతమైన సంచలనం సృష్టించిన పేరు. మొదటిసారి ఆమె నా ఇన్‌స్టిట్యూట్‌లో చేరటానికి వచ్చినపుడు ఆమెమీద నుంచి కళ్ళు తిప్పుకోలేక పోయాను. స్టన్నింగ్ బ్యూటీ! కొన్నాళ్ళు గడిచాక, నా పరిచయం పెంపొందించుకోడానికీ, ఆమె దృష్టిని ఆకర్షించడానికీ నేను చేయని ప్రయత్నం లేదు. పోతే, ఎంతో తెలివిగా ప్రవర్తించేవాడిని. ఎక్కడా బయట పడలేదనే నా నమ్మకం.

ఆమెను ఒక అపూర్వమైన అందగత్తెగా నేను గుర్తించినట్లు అనేకసార్లు మాటల్లో వ్యక్తపరచేవాణ్ని. అందుకామె సంతోషించినట్లే కనిపించేది కూడా! కాని నా "గురుస్థానం" వల్ల, నా వాంఛలను ఆమెకు వెల్లడించే అవకాశం ఎప్పుడూ రాలేదు

సరోజతో పెళ్ళి అయాక. 'రమ'ను ఇంచుమించు మర్చిపోయాననే చెప్పాలి. కాని, ఎప్పుడయినా, 'అందమైన ఆడది' అన్న పదానికి నా మనసులో రూపం ఇవ్వాలంటే, అది 'రమ' రూపమే అయ్యేది ఈ ప్రభావం నుండి మాత్రం నేను తప్పించుకోలేక పోయాను.

* * *

నాకు అతి సమీపంలో 'ఆటోరిక్షా' ఆగింది. అందులోంచి దిగి నావైపే నడిచి వచ్చేది—ఆశ్చర్యంతో కళ్ళు వెడల్పు చేసుకుని చూశాను— ఆమె 'రమ !'

మనిషి ఆలోచనలకు కూడా ఏదన్నా విద్యుదయస్కాంత ప్రభావం ఉండి, ఆమె అక్కడ ప్రత్యక్షమైందా! లేకపోతే ఇది ఎంత యాదృచ్ఛికం !

"నమస్తే మాస్టారూ!" ఆమె నవ్వుతూ నా దగ్గర కొచ్చింది.

"హల్లో! రమాదేవీ! ఇటీజ్ ఎ ప్లెజంట్ సర్‌ప్రైజ్" అన్నాను.

ఇద్దరమూ ఆ సమయంలో అక్కడ

ఉన్నందుకు గల కారణాలను విశదీకరించు కున్నాం.

"అయితే చదువు మానేసి సినిమాల్లో చేరావన్నమాట. ఏ సినిమాల్లో వేశావు?" నేను చూసిన సినిమాల్లో ఎక్కడా ఆమెను చూసిన గుర్తు లేదు చూస్తే అప్పుడేగుర్తు పట్టేవాడిని!

"కాస్త చెప్పుకోదగ్గ వేషం వేసింది మొదటి సినిమాలోనే. కాని అది 'ఫ్లాప్' అయింది ఆ తర్వాత ఎంచుకోదగ్గ ఏమీ లేనట్లే." అంది నవ్వుతూ ఆ మాటల్లో బాధ ఏమీ వ్యక్తం కాలేదు

"అలాగా! ఎందుకటా జరిగింది?" కాస్త సానుభూతి చూపుతూ అడిగాను.

"బాధపడ్డానికేమీ లేదులెండి. నా ముఖంలో అందాన్ని పూర్తిగా గ్రహించేశక్తి వాళ్ల కెమెరాలకు లేదుట. ఏదో 'ఫోటో జెనిక్' అంటారు చూడండి. అదీగాక, నేను అనుకున్నంత నటనా ప్రతిభ నాకు నిజంగా లేకపోవడం మరో కారణం." నిజాన్ని అంత నిర్భయంగా ఒప్పుకోవడంలోనూ, హాస్యంగా మాట్లాడ్డంలోనూ ఆమెకంత శక్తి ఉందని తెలీదు నాకు.

ఆమే, మళ్లా, "అయినా, ఇతర భాషల సినిమాలలో కాస్త మంచి వేషాలే వస్తున్నాయిలెండి" అని, ఆ సంభాషణకు ముగింపుగా,

"అవునూ, మీరు ఎక్కడికి వెళ్లాలి? మా యింటికి రాకూడదూ?" అడిగింది.

"తప్పకుండా! కాని మీ ఇల్లు ఎక్కడ? ఎప్పుడు రమ్మంటావు?"

"ఎప్పుడో ఎందుకు? ఇప్పుడే రండి" నేను ఆశించని ఆ చనువుకు ఆశ్చర్యపడాలో ఆనందపడాలో తెలీలేదు.

"ఈమె నాకు పూర్వం తెలిసిన 'రమ' యేనా! ఇంకా పెళ్లయిందో లేక ఒంటరిగానే ఉంటోందో! ఇంత రాత్రివేళ ఒక ఆడపిల్ల మగవాణ్ణి ఆహ్వానించడంలో అర్థం ఏమిటి?" అనుకున్నాను. మరికాస్త ఆలోచిస్తే అంత ఆశ్చర్యపడవలసినదేదీ అందులో లేదనిపించింది. ఆమె సినీ ఫీల్డులో పనిచేస్తోంది. మగవారితో 'సోషల్'గా ఉండడం అలవాటు అయి ఉండవచ్చు. అంత మాత్రంచేత నేను ఇలా ఆలోచించడం మంచిదికాదు— అని సమర్థించుకున్నా, నాకేదో 'శుభముహూర్తం' ఉందేమోనన్న ఆశ మాత్రం లోపల కలగ సాగింది.

ఇలా నేను ఆలోచిస్తున్నంతలో, ఆమె 'టాక్సీ' పిలిచింది. యాంత్రికంగా ఆమెను అనుసరించాను.

* * *

'తేనాంపేట'లో చిన్న డాబా యిల్లు. కనీసం మూడు, నాలుగు వందలయినా అద్దె ఉంటుందని అంచనా వేశాను. ఇంట్లో ఆమె తల్లి, చిన్న తమ్ముడు ఉన్నారు. తల్లికి నన్ను పరిచయం చేసింది.

"చాలా సంతోషం బాబూ! రండి" ఆహ్వానించింది ఆమె.

తనతో నన్నుకూడా భోజనం చేయమంది. నా భోజనం అయిపోయిందని ఆమెనునమ్మించడం మహా కష్టమయింది.

"అయితే నేను తిన్నంతసేపూ సాయం కూర్చోండి" అంటూ నన్నూ తన ప్రక్కన కూర్చోబెట్టుకుంది. ఆమె చూపుతున్న ఆ చనువూ, ఆప్యాయతా, నన్ను ఊహా ప్రపంచంలో ఎంతోఎత్తున విహరింపచేస్తున్నాయి.

ఆమెకు అన్నం వడ్డించి, ముసలామె వెళ్లి పడుకుంది.

ఇద్దరమూ మధ్య గదిలో కూర్చొని కాస్సేపు కబుర్లు చెప్పుకున్నాం. నా సంసారపు విషయాలు అడిగింది. ఆసక్తిగా వింది. తన సినిమా విషయాల గురించి మాత్రం కాస్త అనాసక్తంగా జవాబులు చెప్పింది.

"నా మాటలతో మీకు విసుగెత్తించడం లేదుగదా! మీకు ఎప్పుడు నిద్రవస్తే అప్పుడు చెప్పండి - వీధి గదిలో పడుకుందురుగాని" అంది కాస్సేపయిన తర్వాత.

"అబ్బే! తొందరేమీ లేదు నా నిద్రకి" అన్నాను.

"అయితే కాస్సేపు పేకాడుకుందామా?" తలూపాను. ఆమె పేక తేవడానికి వెళ్లింది. నేను తెచ్చిన చీర పార్సెల్ చేతిలోకి తీసుకున్నాను. ఆమె రాగానే—

"రమా! నువ్వేమనుకోకపోతే, ఈ చీర తీసుకో" నా గొంతులో కొంచెం వణుకు, గుండె వేగంగా కొట్టుకోవడం, నాకే తెలుస్తున్నాయి. నేనేదో తప్పు చేస్తున్నానన్న నా 'ఫీలింగ్' ఆమె తప్పకుండా గమనించే ఉంటుంది.

"ఎందుకు మాస్టారూ! అది మీ శ్రీమతి గారికోసం కొన్న చీర కాదూ!" ఆ చీర తన చేతిలోకి తీసుకుని పరీక్షిస్తూ అంది. నాలో ఏదో ధైర్యం హఠాత్తుగా చోటు చేసుకుంది.

"అవుననుకో! అయినా ఈ ఊళ్లో నిన్ను చూశాక ఇది నీకు ఇవ్వాలనిపించింది" అన్నాను.

"అబ్బ! 'బ్యూటిఫుల్' సెలక్షనండీ! ఇది తప్పకుండా నేను తీసుకుంటాను" అంది

కాస్సేపుండి నేను వీధి గదిలోకి వెళ్లి లైటు తీసేసి పడుకున్నాను. ఆమె ఆ మధ్య గదిలోనే ఉండిపోయింది. రెండు గదులకూ మధ్య తలుపు తీసే ఉంది! ఆమె గదిలోకూడ దీపం ఆరిపోయింది.

## చైతన్యా!

చైతన్యా!
నువ్వు నాతో నడిస్తే
యువతకు అందిస్తాను స్నేహ హస్తం
నువ్వు నాతో జతకడితే
సమతకు రూపం పోస్తాను.

చైతన్యా!
నీ పేరు కవితకు ఊపిరి
నీ గళం వికసించే ఉషస్సు
నా కలానికి నువ్వే తేజస్సు.
నిన్ను చూడడం కోసం
మనసు నిండా పెంచుకొన్న ఓపిక
అదీ—గుండె లోతుల్లో వెలుగుతూన్న దీపిక.

మనసు కళ్లకు అగుపిస్తుంది నీ రూపు
మమతా మనసులను చూస్తుంది నీ చూపు.
తపించే మనసులో ఝరిలా
ప్రాణం పోసుకొంటావు నువ్వు.

చైతన్యా!
నీ మాటలో వుంది మేలుకొలుపు
నీ పాటలో వుంది జాతికి గెలుపు
నీ జీవిత మంతా జిలుగు తెలుపు
కవి మనసుకు నీ పేరే తలపు
అందుకే కలమెత్తి గళమెత్తి ఈ పిలుపు.

— రంగినేని సుబ్రహ్మణ్యం.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మ వ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ, రండి

డా॥ దేవర,
మార్కాడి గుడివర్లు, తెనాలి.

బ్రాంచి: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17.



74 సం.గా అఖండ ఖ్యాతిగాంచిన

నారసింహ లేహ్యం

రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు
అన్ని రకములైన (ముఖ్యముగా పురుషుల) బలహీనతలను పోగొట్టి రక్త వృద్ధిని, పుష్టిని కలిగించు వాజీకరము
1 డబ్బా రు. 7—25 పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కో.,
పెందేవి 523273 [ప్రకాశం జిల్లా]

క్యాటలాగు ఉచితము. కోరినవారికి ఏజన్సీలు ఇవ్వబడును.






ఆంధ్రప్రదేశ్‌లో ఏజన్సీలు ఇవ్వబడుచున్నవి

VIJAYA : MPM


# రమా-నేనూ-సరోజా

గంటసేపు గడిచినా నాకు నిద్ర వచ్చే సూచనలేవీ కనిపించలేదు. మనసంతా ఏదో దాహంగా- తీరని ఆశతో అశాంతిగా బాధ పడుతున్నాను

"ఆమె దగ్గరకు వెడితే! అరుస్తుందా? ఇంత అభిమానం, గౌరవం చూపిన ఆమెను తను అవమానించినట్లవుతుందేమో! అయినా అసలామె ఎందుకు నన్ను ఇంత దూరం తెచ్చినట్లు? కేవలం మా పాత పరిచయాన్ని పురస్కరించుకుని ఇంత చేసిందా? లేక—వేరే ఏదయినా ఉద్దేశ్యం ఉంటే తను అంత 'కామ్'గా ఎలా ఉంది? అవును—మరి, ఆమె ఆడది అంతకన్నా ఏ స్త్రీ మాత్రం పురుషుడికి 'గ్రీన్ సిగ్నల్' ఇవ్వగలదు? నాకేదన్నా కోరికా, ధైర్యం ఉంటే నేనే చొరవ చూపాలి."

ఇలా ఆలోచించి, ఆలోచించి, లేచి ఆమె గుమ్మంవరకూ వెళ్ళాను. మళ్ళా ఏదో సంకోచం, భయం. అక్కడే తారట్లాడుతున్నాను.

హఠాత్తుగా ఆమె గదిలో లైటు వెలిగింది. ఉలిక్కిపడ్డాను. నేనిచ్చిన చీర కట్టుకుని ఆమె నిలబడి ఉంది.

"ఏం మాస్టారూ! నిద్రరావటంలేదా?" నవ్వుతూ అడిగింది. ఆ నవ్వులో ఏదో కవ్వింత ఉన్నట్లే తోచింది. ఎలా ధైర్యం చెయ్యాలో తెలీటంలేదు. ఆతృత, ఆవేశం, ఆశ! అన్నీ కలిసి నన్ను అయోమయంలో పడవేశాయి.

"రమా! ఇందాక నువ్వు ఆటో దిగే ముందు నేను ఏం ఆలోచిస్తున్నానో తెలుసా? చెబితే నమ్ముతావా? నిజంగా నీ గురించే..."

"అంతా అబద్ధం" ఓరగా చూస్తూ అంది.

"రమా! నేను కలలోనైనా ఆశించలేని అనుభవాలు నాకు ప్రసాదించాలని వచ్చావు. అడగనిదే వరాలిచ్చిన దేవతవు. నీకు నేనెలా కృతజ్ఞతలు తెలపుకోను?"

ఆమె "అంతంత మాటలు వద్దు. అయిదేళ్ళ క్రిందట, అంటే మీ దగ్గర నేను చదువుకునే రోజుల్లో ఇది జరిగి ఉంటే, మీ కృతజ్ఞతలకు నేను అర్హురాలినై ఉండేదానినేమో! ఇప్పుడు అంత కృతజ్ఞత అనవసరం."

నేను ఆశ్చర్యంగా అడిగాను, "ఏం?"

"నేను అనాఘ్రాత పుష్పాన్ని కాదుగా."

ఆమె ఇంకా చెప్పసాగింది, "సినిమాలలో చేరడం కోసం నేను నా శరీరాన్ని ఖర్చు చేసుకోలేదు కాని, సరైన సంపాదన లేని పరిస్థితులలో కూడ ఖరీదైన జీవితం పట్ల వ్యామోహంవల అతి విలువైన నన్ను నేనే కొద్దిగా ఖర్చుచేసుకున్నాను! కాని నాకు నేను మిగుల్చుకోగలిగింది కొద్ది "అభిరుచి" మాత్రం. నన్ను ఆకర్షించిన వారికే అమ్ముడు పోయాను. కాని నన్ను కొనుక్కుంటున్నామన్న అహంభావాన్ని ఎవరిలోనూ సహించలేదు. అంతేకాదు— నా మీద నాకే అసహ్యం కలిగే స్థితికి ఏనాడూ రాకూడదని, అందుకు తగిన జాగ్రత్తలన్నీ తీసుకున్నాను. అయినా, విచిత్రం! నామీద నాకు అసహ్యం కలిగే రోజు— వైరాగ్యం కలిగే రోజు— ఎంతో దూరంలో లేదని పిస్తోందిప్పుడు.

ఆమె మనసు విప్పుకుంటోంది. నన్నేదో తెలీని నీరసం ఆవహిస్తోంది. మాటలు లేకుండా వింటున్నాను.

"ఇప్పుడు నామీద మీకు ఇందాకటి ఆకర్షణ లేదుకదూ! కాని, నేనుచెప్పిన ఆ పతనమే జరుగకపోయి ఉంటే ఈ రోజు పిలిచి మీకు అందేదాన్ని కాదు." ఆమె సన్నగా నవ్విన నవ్వు వేయి గొంతులుగా నన్ను అపహాస్యం చేస్తున్నట్లనిపించ సాగింది. నా అల్పత్వాన్ని ఎవరో వేలెత్తి చూపుతున్నట్లు బాధపడసాగాను.

నా మనసు అర్థం చేసుకున్నట్లుగా అంది—

"నా మాటలకు బాధ పడుతున్నారా మేస్టారూ! ఈ రోజు మిమ్మల్ని చూడగానే గతించిన రోజుల నా ప్రాభవం అతి 'గ్లామరస్'గా గుర్తుకు వచ్చింది! ఆ రోజుల్లో, నాకున్నదీ, ఇప్పుడు లేనిదీ ఒకటే- నన్ను చూసి నేను గర్వపడడం. అప్పట్లో నాతో పరిచయం ఉన్నవారిలో ఎంతమందో నన్ను కోరి ఆశాభంగం పొందారు. కోరిక ఉన్నా బయట పడనిది మీరొక్కరేనేమో! బహుశా అందుకే ఈరోజు నాకునేనై మిమ్మల్ని కోరుకున్నాను."

ఇదా స్త్రీ హృదయం! కించిత్తు గర్వ రేఖ వాలో పొడచూపినా, మనసులో ఉద్రేకం

తగ్గిపోయి, రకరకాల ఆలోచనలు ముసురుకోసాగాయి. కొంచెం బాధపడుతూ అన్నాను—

"కాని, రమా! నీ జీవితం ఏటువైపు వెడుతోంది! దయచేసి నీ జీవిత పథాన్ని మార్చుకో! ఈ ప్రపంచానికీ, నాలాంటి వాళ్ళకూ కేవలం కలల్లో మాత్రమే చేరువ కాగల ఉన్నత స్థానంలోకి ఎగ్రబాకి పో"— నా గొంతులో ధ్వనించిన 'సిన్సియారిటీ'కి, జాలికి, ఆమె కరిగిపోయింది. కృతజ్ఞతతో నన్ను కౌగిలించుకుని ఏడ్చేసింది.

అంతలోనే తేరుకుని, "చాలా థాంక్స్ మేష్టారూ! బహుశా కొద్ది రోజుల్లోనే నా భావి జీవితాన్ని గురించి ఏదో నిర్ణయం తీసుకుంటాము. సరైన వరుడు దొరికితే పెళ్ళి చేసుకుంటానేమో కూడా! కాని పాడైన నా జీవితాన్ని గురించి ఏమీతెలీని అమాయకుణ్ణి మాత్రం మోసం చేయలేను" నేను మౌనంగా వింటున్నాను. ఆమె వెళ్ళిపోయింది.

*   *   *

నేను మరో రెండు రోజుల్లో మావూరెళ్ళిపోయాను. మా ఇంటికి తాళం వేసి ఉంది. ప్రక్కవాటా వాళ్ళ అబ్బాయి తాళంచెవి తెచ్చిఇస్తూ, సరోజ రాసిన ఉత్తరం కూడా ఇచ్చివెళ్ళాడు. వాళ్ళ పుట్టినింటి వద్ద నుండి వెంటనే బయలుదేరి రమ్మని ఉత్తరం రాగా తను వెడుతున్నాననీ, నన్ను కూడ శలవు పెట్టుకు రమ్మనీ అందులో భావం.

*   *   *

ఆ మర్నాడు సాయంత్రానికి వాళ్ళ ఊరికి వెళ్ళాను. అంతా హడావిడిగా ఉంది. మా తోడల్లుడికి— అంటే సరోజ అక్క మొగుడికి స్కూటరు యాక్సిడెంటు అయిందట అతణ్ణి ముందుగా పరామర్శించాను.

"పెద్ద గాయాలేవీ తగల్లేదుగానీ, వెన్నెముక కాస్త 'ఎఫెక్టు' అయింది బ్రదర్! కొన్నాళ్ళు పక్కమీద నించి లేవ వద్దని ఆంక్ష పెట్టాడు డాక్టరు" అన్నాడతను నవ్వుతూ

'హాయిగా సేవలు చేయించుకోవచ్చులెండి' అనబోయి సభ్యత కాదని ఊరుకున్నాను.

ఆ రాత్రి పడుకోబోయేలోగా సరోజ నాతో ఒక్కమాట కూడా మాట్లాడలేనంత హడావిడిగా ఉంది. ఆ బావగారి సేవలన్నీ తనే ఏందుకు చేస్తుందా అని చిరాకేసింది. ఆ మాటే అడిగాను, రాత్రి కలుసుకోగానే.

"అదేమిటండీ అలా అంటారు! వాళ్ళు అంత బాధలో ఉంటే కాస్త సహాయం చేయడం తప్పా? మా అమ్మ పెద్దదీ, అనారోగ్యం మనిషీనూ..." అప్పటికి ఆ 'టాపిక్' ఇంకా పొడిగించడం అర్థరహిత మని గ్రహించి, ఆమెను దగ్గరకు తీసుకున్నాను.

"మద్రాసు నుంచి ఏం తెచ్చారు?" అడిగింది.

"ఈసారి ఏమీ తేలేదే" అన్నాను. ఆ విషయంలో ఆమె ఏమీ తర్కించకపోయినా, నా మనసులో నాకే 'కించ'గా ఉంది నేను చేసిన పనికి. ఈమె కోసం కొన్న చీర మరొకామెకు బహూకరించడమే కాదు — అదేచీరలో ఆమెనిచూసి మురిసిపోయాను...

ఆలోచించి, ఆలోచించి, నన్ను నేను ఒక రకంగా సమర్థించుకున్నాను. ఈ ప్రపంచంలో అసలు ఏది తప్పు?

అక్కడ రెండు రోజులుండి బయలుదేరాము. సరోజ నాతో వస్తుందనుకున్నాను. ఆమె బయలుదేరే ప్రయత్నాలు ఏవీ చేయక పోవడం చూసి, కారణం అడిగాను. ఇంకా కొన్నాళ్ళు అక్కడే ఉంటానంది. ఆమె


తలనొప్పా? అయితే తీసుకోండి ఒక గ్లాసెడు నీళ్ళు



మరియు ఒకే ఒక సారిడన్

[BP. 2158]

తండ్రి సరిగా ఆ సమయానికే అక్కడికి వచ్చి దాన్ని (సరోజను) కొద్దిరోజులు అక్కడ ఉంచవలసిందిగా మరీమరీ కోరాడు. నాకు ఇష్టం లేకపోయినా వాళ్ళను అక్కడే ఉంచి నేనొక్కణ్ణే బయలుదేరి వెళ్ళాను.

వారం రోజులు ఒక్కణ్ణే గడిపేసరికి ప్రాణం విసిగిపోయింది. మళ్ళా నాలుగు రోజులపాటు శలవు పెట్టి తిరిగి వెళ్ళాను— ఈసారి ఎలాగైనా సరోజనీ పిల్లల్నీ తీసుకు రావాలన్న సంకల్పంతో.

ఆ రోజున నాలో కలిగిన అనుమానం వంటిది మాత్రం ఎవడికీ ఎప్పుడూ రాకూడదు. అమితంగా బాధపడి మనశ్శాంతికి దూరమయ్యే పరిస్థితులలో ఒక్కసారిగా పడిపోయాను. నాకంతగా కలవరం కలిగించిన దృశ్యం— సరోజా, దాని అక్క మొగుడూ కలిసి చదరంగం ఆడుతున్న దృశ్యం. అసలే వంటరితనం నాలో కలిగించిన కోపానికి తోడు, ఆ సన్నివేశం కలిగించిన ఆవేశంతో ఊగిపోయాను. ఆ పక్షిగాడు మంచంమీద దిండ్లు పెట్టుకుని దర్జాగా కూర్చోగా ఈవిడ ఆ మంచానికి అతి సమీపంలో కుర్చీలో కూర్చొని ఉంది. ఇంట్లో ఎవరి పనుల్లో వాళ్ళున్నారు. వాళ్ళెవరికీ ఇది ఎబ్బెట్టుగా కనిపించలేదా? ఆఖరికి వాడి పెళ్ళానికి కూడా!

హఠాత్తుగా అంత కోపం మింగలేకా, పైకి వెళ్ళబోసుకోలేకా నేను పడ్డ అవస్థ ఆ పరమాత్ముడికే తెలియాలి. సభ్యత కోసం చచ్చినట్టు నవ్వుతూ మాట్లాడవలసిన ఖర్మ ఒకటి!

నాకూ సరోజకీ ఏకాంతం దొరికినది చాలా రాత్రివేళ. వెంటనే నా మనసులో ఉన్న కోపమంతా బైటకొచ్చేసింది పదునైన మాటలతో. అదేమీ పెద్ద విషయంకానట్టు అతి తేలికగా తీసిపారేసిందామె. ఇంకా పెద్ద గొంతుతో ఏదో మాట్లాడబోతుంటే దాని నోరు మూయించి నా పరువు బయట పడకుండా చూసుకోవడానికి తల్ప్రాణం తోక కొచ్చింది.

ఇంక ఆ విషయం అక్కడ మాట్లాడి లాభంలేదనీ ఇంటికెళ్ళినాక తేలవలసిందేననీ నిశ్చయించుకున్నాను. దానికెలా బుద్ధి చెప్పాలా అన్న ఆలోచనలతో, కోపంతో నా బుర్రకి సరైన ఆలోచన కూడా రావటం లేదు.

"తెల్లవారుతూనే మన ప్రయాణం. అన్నీ సిద్ధం చేసుకో" తీవ్రంగా అన్నాను.

"లేడికి లేచిందే పరు"గన్నట్లు ఏమిటండీ అంత తొందర? ఇంకొక్క రెండు వారాలయినా ఇక్కడుండనివ్వండీ, ప్లీజ్". ఆమె అభ్యర్థనపట్ల నాకే మాత్రం సానుభూతి గలుగకపోగా, కసి, అసహ్యం పెరిగిపోయాయి.

"ఏం! నీ బావగాడితో కులకడానికి రెండు వారాలు సరిపోతుందా?" కసిగా అడిగాను.

"ఏమిటండీ ఆ బుద్ధిలేని మాటలు! మీకేమయిందసలు?" అంటూ ఏదో సర్ది చెప్పబోతుండగా...

"నోర్మూయ్! మొగుడి కంటే ఇతర వెధవల్ని ఎక్కువగా చూసే నీలాంటి దాని మొహం చూడ్డం కూడా మహాపాపం. నువ్వసలు నా ఇంటికి రానేరావద్దు ఇక్కడే తగలడు" అంటూ ఆక్షేపించి కోపంలో అప్పటికప్పుడే బయలుదేరి వెళ్ళిపోయాను.

రమాకి, సరోజకి తేడా ఏముంది? అనుకున్నాను— అప్పటి నుండీ రెండు మూడు రోజులపాటు మానసికంగా నరకమే అనుభవించాను.


నిజంగా ఆ బావగాడికీ సరోజకీ ఏదన్నా సంబంధం ఉందేమోనన్న ఆలోచన శూలంలా పొడవసాగింది. నాకున్న సర్వాన్నీ ఎవరో దోచుకున్నట్లు, ఏమీలేని వాడిగా నేను మిగిలిపోయినట్లు భావంకలిగి ఏ పనిమీదా ఆసక్తి లేకుండా పోయింది.

ఇన్నాళ్ళు నాతో కాపురం చేసిన మనిషేనా అది! నేను, పిల్లలు తప్పించి వేరే ఏ ధ్యాసా లేని మనిషి ఇలా ఎందుకు ప్రవర్తించింది? నేను కోపగించుకుని వచ్చానని తెలిసి కూడా నిమ్మకు నీరెత్తినట్టు అక్కడ ఎలా ఉండగలిగింది? నేను వదిలేస్తే...సరోజా, నా పిల్లలూ నేను లేకుండా ఉండగలరా? అసలునేను ఇలా ఎంతకాలం గడపగలను? ఏమి కాబోతోంది మా సంసారానికి?

అసలు ఆ ఇంట్లోవాళ్ళు మనుషులేనా? ముఖ్యంగా సరోజ అక్క ... నాలో ఇంత కలవరం కలిగించిన ఆ విషయాలు దానికేమీ అనుమానం కలిగించలేదా? ఈ ఆలోచన వచ్చినపుడు మాత్రం నేనేమయినా పొరపాటుగా ప్రవర్తిస్తున్నానేమో అన్న ఆశ కలిగేది. కాని మొత్తం మీద నాకు కలిగిన అనుమానం పెనుభూతమై నన్ను వేధించింది.

మనసులో ఈ సంఘర్షణ జరిగేటపుడు అనేకసార్లు నాకూ రమకూ మధ్యన జరిగిన సంగతి గుర్తుకువచ్చేది నేను చేసిన తప్పుకు ఇది శిక్ష? అనిపించేది. నిజానికి నేను కొంత పొరపాటు చేసి ఉన్నా సరోజ పట్ల నా బాధ్యత మరచిపోలేదు. ఆమెకు అన్యాయం చేయాలన్న ఉద్దేశ్యం కించిత్తు కూడా లేదు! చేయలేను కూడా!

కాని, నా అనుమానం నిజమైతే మటుకు, అందువల్ల ప్రత్యక్షంగా ఎంత మందికి అన్యాయం జరుగుతుంది? ప్రతి చర్యకూ ఒక ప్రతిచర్య ఉంటుందన్నది భౌతికశాస్త్ర సూత్రం. ఆ రకంగా చూసినా ఆ తప్పుకు ఇంతశిక్ష న్యాయమా? అని నన్ను



వేను ఓదార్చుకుంటూ రెండు రోజులు గడిపాము, రోజొక యుగంలా. మూడో రోజున వచ్చింది ఒక ఉత్తరం. భయం భయంగానే ఉత్తరం తెరిచి చదవసాగాము.

"మై డియర్ సారూ!

బహుశా వింతో ఆగ్రహంతో ఉండి

# రమా-నేనూ-సరోజా

ఉంటారు కదూ ఈపాటికి! అంత కోపం మీకు వస్తుందని తెలిసి కూడా నేను గమ్మున ఉన్నానంటే, అందుకు తగ్గ కారణం ఉందన్న నా ధైర్యానికి కారణం నాకు మీమీద ఉన్న నమ్మకం మాత్రమేననీ అంటే మీరేమంటారు? మీ మామూలు పద్ధతిలో "ఆడదాని కింతటి వ్యక్తిత్వం కూడ"దంటారా!

ఇక అసలు విషయానికి వస్తాను. మా బావకు జరిగిన 'యాక్సిడెంటు'లో వెన్నెముక దెబ్బతిన్నదని మీకు తెలుసు గదా! దాని విషయంలో కొన్ని పరీక్షలూ, అవసరమైన ట్రీట్‌మెంటూ అయ్యే వరకూ అతను దాంపత్య జీవితానికి దూరంగా ఉండాలనీ, అందుకు ఏమాత్రం తేడా జరిగినా అతనికి చాలా ప్రమాదమని హెచ్చరించారు డాక్టర్లు. ఈ విషయం అతనికి తెలీకుండా ఉండడం మంచిదనీ, లేకుంటే "సైకలాజికల్"గా 'డిప్రెస్' అయ్యే అవకాశం ఉన్నదనీ కూడా చెప్పారు.

ఆ విషయం మా నాన్నగారు నాకూ, అక్కకీ మాత్రం చెప్పి, అక్కను అతని దగ్గర ఒంటరిగా ఉండకుండా– అదీ అతను గమనించలేనంత నేర్పుగా చేయమని అడిగారు. ఇక ఈ విషయం మీ దగ్గర కూడా దాచిన కారణం– అక్క రిక్వెస్ట్.

మీరు చూసినవీ, మీకు కోపం, బాధ కలిగించినవీ అయిన సంఘటనలన్నీ ఈ కారణాన జరిగినవే. మీ ప్రేమ మీద, మీ గొప్పతనంమీద, నాకున్న నమ్మకం నాకు ఆ మాట ఇచ్చే ధైర్యాన్ని ఇచ్చింది. అర్థం చేసుకుని క్షమిస్తారు కదూ!

మరో శుభవార్త– బావకి చిన్నదే చిన్న 'ఆపరేషన్' చేశారు. అతను ఇప్పుడు కులాసాగా ఉన్నాడు. మరికొన్ని రోజులలో మామూలు మనిషి అవుతాడు. అక్క ప్రాణం కుదుట పడింది.

నేనూ పిల్లలూ రేపు 'మెయిలు' లో బయలుదేరి వస్తున్నాం. స్టేషనుకు రండి.

మీ సరోజ.

*　　*　　*

సరోజ సైన్సు స్టూడెంటు. తప్పా. శిక్షల విషయంలో నా ఎనాలిసిస్సూ, నేను భయపడిన విషయమూ, అందుకు కారణమూ ఒక్కటీ దాచకుండా చెప్పేశాను.

కాస్సేపు ఏడ్చింది. కోపగించుకుంది. రెండు మూడు రోజులలో పూర్తిగా శాంతించింది.

"మీరు చేసినది అక్షరాల తప్పే. విప్పి తెలిపి ముట్టుకున్నా, తెలిక ముట్టుకున్నా


VENUS COLLEGE OF COMMERCE
53-A, Usman Road, T. Nagar, MADRAS-17. Ph : 440603.
(Recognised by I. M. C., Bombay)
శిక్షణ ఇవ్వబడును:
డి.కామ్. (ఐ యమ్.సి.) [ఓరల్ /పోస్టల్] యమ్.బి.ఎ. & సి.ఎ.
బి.కామ్. (ఆంధ్రా, ఉస్మానియ, యస్. వి. యూనివర్శిటీ)
సి.ఎ.ఐ ఐ బి., ఇన్‌కమ్‌టాక్సు ఇన్‌స్పెక్టర్సు
స్టేట్ బ్యాంకు ప్రొబేషనరి ఆఫీసర్సు పరీక్షలు
ప్రాస్పెక్టసు కొరకు రు. 3/ ఎమ్. ఒ. చేయండి.
DR. Y. RAMOJI RAO, M. A., M. Ed., Ph. D., Director of Studies.



అప్పు లభించును
రు. 20,000 లు అంతకు మించి, సరళమైన వడ్డీ మరియు సులభ వాయిదాలపై భవనములు, భూములు, షాపులు, పారిశ్రామిక యూనిట్లు, మిల్లులు, థియేటర్సు, ప్రయివేటు లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ఓనర్‌షిప్ ఫ్లాట్లు హామీలపై లభించును. వ్రాయండి లేదా నేరుగా సంప్రదించండి.
SUPREME CORPORATION (Bankers)
F. 15, 'EVEREST' 7th Floor, Near Famous Cine Laboratory,
Tardeo Road, BOMBAY-400034, Phone : 385126.



బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో!
ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు ________
విలాసము ________
________ PIN ________


కేసరి కుటీరం (ప్రైవేటు) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ – సికిందరాబాద్ –

## పెట్రోలుకి బదులు చెరకురసం

బ్రెజిలు దేశంలో చెఱకునుంచి తీసిన రసంతో కార్లను నడుపుతున్నారట. ఈ రసాన్ని కొన్నిటితో చేర్చి కారుకు ఇంధనంగా తయారు చేసే ఫ్యాక్టరీలు అక్కడ నూటడెబ్భయి వున్నాయట. ఆ కలిపే పేవీ ప్రమాదమైనవి గాపోతే పెట్రోలు టాంకునిండా చెఱకు రసం పోసుకుని, ప్రయాణం మధ్యలో ఆటాంకులోంచి రసం తీసుకుని సేవించవచ్చుకూడా !

## తొమ్మిదో పెళ్ళి తెచ్చిన తంటా

టర్కీకి చెందిన ఎస్కిరమ్ అనే పట్టణంలో కమాల్ అనే వో యువకుడు తొమ్మిదో పెళ్ళి ఘూం ఘూమ్మని చేసుకున్నాడట. ఈ పెళ్ళికి అతని మాజీ భార్యలు కూడా విచ్చేశారట. విందు అనంతరం అతను వొక్కో మాజీ భార్యతోనూ గడపవరకూ వెళ్ళి, వీడ్కోలిచ్చి తిరిగిరావడం ఆరంభించారట. ఈ తతంగం చూసిన కొత్త పెళ్ళికూతురు "వాటీడార్లిన్" అని తన మాతృ భాషలో చికాకుపడి, చుట్టూ చూసి, పెళ్ళిచూడ్డాని కొచ్చిన పెళ్ళికొడుకు స్నేహితుల్లొకడ్ని చూసి "ఓ డార్లింగ్ ; బిలవ్డ్" అనేసి వానితో లేచి చక్కాపోయిందట. ఎనిమిదో మాజీ భార్యను సాగనంపి తిరిగొచ్చిన కమాల్ తన తొమ్మిదో భార్య సాగనంపే అవకాశం యివ్వకుండానే వెళ్ళిపోయిందని తెలిసి ఆ దేశపు పద్ధతిలో శివతాండవం చేశాడట.

## నాట్యం సాంప్రదాయం కాదా !

పాకిస్థాన్ దేశంలో ఇకనుంచి టెలివిజనులో నాట్య సంబంధమైన ప్రదర్శనలను చూపరాదని ఆ ప్రభుత్వం నిర్ణయించుకున్నదట. అదేమన,



ఆ దేశపు సత్ సాంప్రదాయ సిద్ధాంతాలకు నాట్యం విరోధి అట. యిన్నాళ్ళూ తెలీలేదేమీ విషయం !

## గుజరాత్‌లో హరిజనులపై అఘాయిత్యాలు

గుజరాత్ రాష్ట్రంలో 1974-1977 సంవత్సరాల మధ్యకాలంలో 36 మంది హరిజనులు హత్య చేయబడ్డారట. 96 మంది తీవ్రగాయాలు తగిలి చావును చూపువాసిలో తప్పించుకున్నారట. 13 మంది హరిజన అమ్మాయిలు బలాత్కారింప బడి శీలం పోగొట్టుకున్నారట. 17 జబర్దస్తీ దొమ్మీలు జరిగాయట.

## ఆరుగుర్ని పెళ్ళాడిన అతివ !

రూస్సీకి చెందిన రజి అనే గ్రామానికి చెందిన ఒకామె ఇంతవరకూ ఒకరికి తెలియ కుండా ఒకరుగా ఆరుగుర్ని పెళ్ళిచేసుకున్నదట. ఈమె చేసుకున్న ప్రతి పెళ్ళిలో కట్నం పేర కొంతడబ్బు తాను గుంజుకున్నదట. ఆరో పెళ్ళిలో వో హరిజన యువకుని వద్ద వెయ్యి రూపాయలు గుంజుకునేసరికాతను పోలీసులతో మొరపెట్టుకుంటే వారొచ్చి యిదంతా తెలిశారట.

## వెల్లుల్లి మేలు !

వెల్లుల్లి వుపయోగం చాలా అమోఘమైనదట. ఈ వెల్లుల్లి వుపయోగంవల్ల గుండె జబ్బులు రానే రావని వైద్య విజ్ఞాన శాస్త్రం చెప్తుంటోందట. పశ్చిమ జర్మనీలో యీ వెల్లుల్లి పంటకు, పండించే వారికి మంచి మంచి డిమాండట.

## కుటుంబనియంత్రణలేని రష్యా

రష్యాలో కుటుంబనియంత్రణ సాధనాలు దొరకనే దొరకవట. ఆ దేశానికి పిల్లలు కావాల్సినందువల్లా, జనాభా పెరగాల్సినందువల్లా ఆ పరికరాల అమ్మకాలను నిషేధించిందట ఆ దేశం. రష్యనులు పొరుగుదేశాలు వెళ్ళి తిరిగొచ్చేటప్పుడే పరికరాలను చాటుమాటుగా తీసుకుపోతున్నారట-వ్వాట్ ! స్మగ్లింగా ! పోయి పోయి కుటుంబనియంత్రణ సాధనాలనా ! ఎవరి కేవి దొరకవో వాటికే కదా గిరాకి పెరిగేది.

## పుర్రెల గిరాకీ !

క్రిష్ణగర్ అనే పూర్ణోని రైల్వేస్టేషనులో వో యువకుడు చేతిలో వో పెద్దపొట్లంతో తచ్చాడు తున్నాడట. అతని వాలకం చూస్తే అనుమానంగా వుండి పోలీసులాపొట్లాన్ని సోదాచేస్తే అందులో వో ప్లాస్టిక్ పేపరులో రెండుపుర్రెలువున్నాయట. ఏమిటి అని గద్దించి అడిగితే కలకత్తాలో యీ పుర్రెలకు మంచిగిరాకిగా వుందని, మంచిరేటిచ్చి కొనేవారున్నారని ఆ పాంథుడన్నాడట.

## సినిమాచూస్తూ భయపడి చనిపోయిన వృద్ధుడు

ఢిల్లీలో వో థియేటరులో ఇంగ్లీషు సినిమా "ఎగ్జార్సిస్ట్" చూస్తున్న 60 ఏళ్ళ ముసలాయన చెప్పున కేకవేసి కొయ్యబారి, పోయాడట. వేగంగా తలుపు వరకూ వచ్చి, అక్కడ వున్న పాటున చనిపోయాడట.

## కిలో వెయ్యిరూపాయలా !

జమ్ముకు చెందిన రీజ అనే వో వూరిలో 75 కిలోల బరువున్న వో వయ్యారిని ఓపెన్ మార్కెట్టులో డెబ్బయ్యయిదువేల రూపాయలకో పురాత్ముడు అమ్మాడట. ఆమెబరువూగొప్పదన్న, వేలంలో ఆమెరేటూ గొప్పదేనని వో చూపరి అన్నాడట. కిలో వెయ్యిరూపాయలా ! అట్లా లెక్కవేయరాదు.

కాలుతుందన్నది నిజం. కాని మీరనుభవించా నంటున్న బాధకంటె ఎక్కువ శిక్షార్హమైనది కాదులెండి మీ తప్పు. అక్కడికే న్యూటన్ మూడో సూత్రం సరిపోయింది'' అంది న్యాయమూర్తిలాగా.

''నా అనుమానం నిజమవుతుందేమో నని, అంత పెద్ద శిక్ష విధి నాకు విధించిందేమోనని ఎంత బాధపడ్డానో తెలుసా!''

''అంతకు పదింతలు తప్పు చేసినా మీకా శిక్ష పడదు. సరా !'' అభయ మిస్తున్నట్లు, లాలనగా అంది.

''ఇంత మంచి గుణం స్త్రీకెలా వచ్చింది సర్లూ ?''

''అది మీ పురుషులకు దేవుడిచ్చిన వరం గుర్తూ !''

